నిత్యజీవితంలో జీవశాస్త్రం పాత్ర

1. విజ్ఞాన శాస్త్రం అంటే?

జ. సత్యాన్వేషణ, క్రమబద్ధమైన విజ్ఞానం, జీవన విధానం

2. శాస్త్రవేత్తలు ప్రతి విషయాన్ని ఏ దృష్టితో గమనిస్తారు?

జ. పరిశీలనాత్మక దృష్టి

3. మొట్టమొదటి శాస్త్రవేత్తగా ఎవరిని పరిగణించొచ్చు?

జ. ఆదిమానవుని

4. సహజ దారాలు?

జ. ఊలు, నూలు, పట్టు

5. కృత్రిమ దారాలకు ఉదాహరణ?

జ. రేయాన్, నైలాన్, టెకరాన్, పాలిస్టర్, టెర్లిన్

6. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దుస్తుల తయారీకి ఉపయోగిస్తున్న దారాలు?

జ. కృత్రిమ దారాలు

7. విజ్ఞాన ప్రగతికి నిదర్శనం?

జ. అతి తక్కువ స్థలంలో బహుళ అంతస్తుల భవన సముదాయాలను కట్టడం

8. గాలి, నీరు, భూమిలో ఉన్న సూక్ష్మజీవుల ఉనికిని రుజువు చేసిన వారు?

జ. లూయీపాశ్చర్

9. సూక్ష్మ జీవులు కలుగజేసే వ్యాధుల నివారణకు టీకామందును కనుగొన్న వారు?

జ. లూయీపాశ్చర్

10. మనదేశంలో టీకా మందునుపయోగించి ఏ వ్యాధిని నిర్మూలించారు?

జ. మశూచి (smallpox)

11. శిశు పక్షవాతం అని దేనిని పిలుస్తారు?

జ. పోలియో

12. పోలియో చుక్కలు వేసి శిశువులకు వచ్చే పోలియోను నిర్మూలించడానికి తోడ్పడే కార్యక్రమం?

జ. పల్స్‌పోలియో

13. డి.పి.టి. అంటే

జ. డిఫ్తీరియా(కంఠవాపు), పెర్ట్యుసిస్ (కోరింతదగ్గు), టెటానస్ (ధనుర్వాతం)

14. పెన్సిలిన్ అనే సూక్ష్మజీవి నాశకాన్ని కనుగొన్నది?

జ. అలెగ్జాండర్ ఫ్లెమింగ్

15. మానవజాతి ఏ విధానంతో జీవనాన్ని సాగించాలి?

జ. జీవించు – జీవించనివ్వు

16. సహజ దారాలకు బదులుగా కృత్రిమ దారాలను తయారు చేయడం వల్ల అభివృద్ధి చెందిన శాస్త్రం?

జ. రసాయన శాస్త్రం

17. విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వల్ల అధిక ఆహారోత్పని ఏ పద్ధతి ద్వారా సాధించగలుగుతున్నాం?

జ. హరిత విప్లవం

18. మూఢనమ్మకాలను రూపు మాపేందుకు కావాల్సిన పరిజ్ఞానాన్ని అందించేది?

జ. విజ్ఞాన శాస్త్రం

19. బయాలజీ అన్న పదం ఏ భాషకు చెందింది?

జ. గ్రీకు భాష

20. బయాలజీ అన్న పదాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టింది?

జ. జీన్ లామార్క్

21. జీన్ లామార్క్ ఏ దేశానికి చెందిన వారు?

జ. ఫ్రాన్స్

22. గ్రీకుభాషలో బయోస్ అంటే?

జ. జీవం

23. Logos (లోగాస్) అంటే గ్రీకుభాషలో అర్థం?

జ. శాస్త్రం (లేదా) పరిశీలన

24. అతి పురాతనమైన శాస్త్రం?

జ. జీవశాస్త్రం

25. జీవశాస్త్రం గురించి లిఖిత రూప సమాచారం మొదటి సారిగా ఎవరి నుంచి లభించింది?

జ. అరిస్టాటిట్

26. అరిస్టాటిల్ తర్వాత జీవశాస్త్రం గురించి లిఖిత రూప సమాచారం ఎవరినుంచి లభించింది?

జ. గేలన్

27. 16వ శతాబ్దంలో ఎవరి బోధన వల్ల జీవశాస్త్రం పునర్జీవం చెందిందని చెప్పొచ్చు?

జ. వెశాలియస్, విలియం హార్వే

28. అధిక ఆహారోత్పత్తికి సరైన మార్గం?

జ. ఉన్న భూమిలోనే అధిక ఆహారోత్పత్తి సాధించడం

29. తక్కువ కాలంలో ఎక్కువ ఆహారాన్నిచ్చే మొక్కల ఉత్పత్తికి తోడ్పడే పద్ధతులు?

జ. వరణాత్మక ప్రజననం, సంకరణం

30. మొక్కల నుంచి ఉత్పత్తి పెరగడానికి ఉపయోగించే పద్ధతి?

జ. వరణాత్మక ప్రజననం

31. మొక్కల్లో అతితక్కువ కాలంలో కావాల్సిన లక్షణం ఉత్పత్తి అవడానికి ఉపయోగించే పద్ధతి?

జ. కణజాల వర్ధనం

32. మొక్క కణజాలాన్ని పెంచుతూ కణాల్లోకి కావాల్సిన లక్షణానికి సంబంధించిన జన్యువుని ప్రవేశపెట్టడం ద్వారా కొత్త మొక్కలను సృష్టించడాన్ని ఏమంటారు?

జ. జెనిటిక్ ఇంజనీరింగ్

33. అనావృష్టి, వ్యాధులని, నేలలోని ఎక్కువ ఉప్పుని తట్టుకుని ఎక్కువ దిగుబడిని ఇచ్చే మొక్కలను ఏ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేస్తారు?

జ. జెనిటిక్ ఇంజనీరింగ్

34. పెన్సిలిన్‌ను వేటి నుంచి తయారు చేస్తారు?

జ. శిలీంధ్రాల నుంచి

35. పోలియో వంటి వ్యాధులనుంచి మనల్ని రక్షించడానికి సహాయపడేవి?

జ. టీకాలు

36. అతిమూత్రవ్యాధి చికిత్సకు ఉపయోగించే ఔషధం?

జ. ఇన్సులిన్

37. జెనిటిక్ ఇంజనీరింగ్ పద్ధతిద్వారా ప్రస్తుతం ఇన్సులిన్‌ను ఏ జీవినుంచి ఉత్పత్తి చేస్తున్నారు?

జ. బ్యాక్టీరియా

38. జన్యువులో కలిగే ఆకస్మిక మార్పులను ఏమంటారు?

జ. ఉత్పరివర్తనాలు

39. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏ చికిత్స ద్వారా ఔషధాలు వాడకుండా అనేక మంది జీవితాలను కాపాడవచ్చు?

జ. జన్యుచికిత్స

40. మానవ జాతి ఆరోగ్యం, ఆనందం, అభ్యుదయం దేనిపై ఆధార పడి ఉంది?

జ. జీవన శాస్త్రం